**International Theatre Institute ITI**
**World Organization for the Performing Arts**

UNESCO
1 rue Mollis
75732 Paris Cedex 15 / France
ITI Headquarters
1332 Xinzha Road, Jing´an
Shanghai / China 200040

ఐటిఐ  సభ్యులు మరియు స్నేహితులందరికీ

యునెస్కో, పారిస్ & షాంఘై, 21 మార్చి 2020

ప్రేరణా లేఖ

ప్రియమైన  స్నేహితులారా,  సహచరులారా, సహవాసులారా

2020  సవాళ్లతో  కూడిన  సంవత్సరం

చీకటి మబ్బులు ఒకచోటికి చేరుతూ , మీ కుటుంబం, స్నేహితులు, సహవాసులు, ప్రపంచం మొత్తం ప్రజలకు సవాళ్లు విసురుతుంటే , మేము మీకు భరోసా ఇవ్వాలని అనుకుంటున్నాము,మేము మీతో ఉన్నాము . మీ సమస్యలే మా సమస్యలు .

ఒక వైపు ప్రస్తుత  పరిస్థితులలో  కరచాలనం, ఆలింగనం చేయలేని ప్రశ్నార్థకమైనప్పుడు,  ఎవరో ఒకరి  హృదయం, ఆత్మను " స్పర్శించడం" తప్పకుండా సరియైనది, ఆహ్వానించాలి .అదే ఎంత కొంత ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్స్టిట్యూట్ సభ్యులు , ప్రదర్శనా  కళాకారులు చేసింది, అలా ఎన్నో  చేస్తూనే ఉంటారు, ఇంకా ఇటువంటి ఆధ్యాత్మిక స్పర్శ ఇప్పటికంటే ఇప్పుడు ఎక్కువ అవసరం .

మీ ఆలోచనా శక్తిని, సృజనాత్మకతని  ఉపయోగించి,మనం  రంగస్థల కళల ద్వారా  ప్రజల దగ్గరకు చేరటానికి కొత్త మార్గాలను కనుక్కోండి . మనం కొత్త మార్గాల ద్వారా పిల్లలు, తెలియని వారు, పెద్దవారు, వికలాంగులు , ఒంటరిగా ఉన్నవారు, నిస్సహాయల దగ్గరకు చేరాలి . మనం కొత్త పద్ధతుల తో  అనారోగ్యంగా ఉన్న వారిని, బాధను అనుభవిస్తున్న  వారిని , యువకులు, వృద్ధులు , ఎవరైతే జైలుల్లో ఉన్నారో , ఎవరు  ఒంటరిగా ఉన్నారో , కుంగుబాటుతో ఒంటరిగా ఉన్నారో, ఎలా ప్రేరణ కలిగించాలో కనుక్కోవాలి .

ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్స్టిట్యూట్ సభ్యులు, స్నేహితులు సృజనాత్మకతకు, ఊహాశక్తి లో నిపుణులు  . మీరు ఉన్నారు, మీరు ఉంటారు. ఇప్పుడు నటీమణులు, నటులు, నాటక దర్శకులు , గాయకులు, సంగీతకారులు, కథకులు, నృత్య కళాకారులు ,కవులు, రచయితలు,అనుకరణ చేసేవారు, తోలుబొమ్మలాటగాళ్లు ,ఎంటువంటి ప్రదర్శనాకారులైనా, పైకి ఎగసి ప్రేరణ కలిగించాలి .

మీ ఊహాశక్తిని ఉపయోగించి కళల ద్వారా ఇతరుల ఆత్మలను సంతృప్తి  పరచండి . మీ సృజనాత్మకతను  ఉపయోగించి కళల ద్వారా  ఇతరులలో వెలుగును నింపండి .

ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్స్టిట్యూట్ కార్యదర్శక అధికారి  తరచుగా మరిన్ని ప్రచురిత  వార్తా లేఖలతో   - తెలియచేయటానికి, ముఖ్యమైన పిలుపులను  పంపించటానికి , మాకు మీరు  పంపించిన  ఇతరులతో పాటించిన ఉత్తమమైన పద్ధతులను  మాతో పంచుకోవటానికి, సౌకర్యం కల్పించి,  ఈ సమయంలో బలమైన భరోసా ఇవ్వటానికి  మీతో చేరువగా ఉంటారు .

దయ చేసి  సురక్షితంగా,ఆరోగ్యంగా ఉండండి . మీ కను చూపు మేరలో ఉన్న ఇతరులకు  మీ ఊహాశక్తి, అవసరమైన చర్యలతో సహాయం చేయండి .ఇలా  దయ చేసి  ఈ ప్రపంచం  మీకు, మీ సహచరులందరికీ  ఒక మంచి గమ్యంగా తయారు చేయటానికి మీ ఊహాశక్తిని వినియోగించండి .

శుభ నమస్కారములతో

మహమ్మద్ సైఫ్ ఆల్ అఫ్కం
అధ్యకులు, ఐటిఐ

టోబియాస్ బియాంకోన్
డీజీ , ఐటిఐ